ప్రకాశం జిల్లా తేది:06-12-2022

**ప్రకాశం జిల్లాలో ఘనంగా 60వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం నిర్వహణ**

**పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు మరువలేనివి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.ఎస్ గారు.**

**శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో హోంగార్డుల సహకారం అభినందనీయం: జిల్లా ఎస్పీ గారు**

**హోంగార్డుల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తున్నాం: జిల్లా ఎస్పీ గారు**

తేదీ 06.12.2022న 60 వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కవాతుకు ప్రకాశం జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిధిగా హాజరయ్యి గౌవర వందనం స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ఎస్పీ గారు పెరేడ్ కమాండర్ జి.హనుమంతరావు గారితో కలసి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఎక్కి పెరేడ్ గ్రౌండ్ లోని హోం గార్డ్స్ ప్లటూన్స్ ను పరిశిలించారు. తదుపరి పెరేడ్ కమాండర్ ఎస్పీ గారి యొక్క అనుమతితో కవాతును ప్రారంభించారు.

అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ 1963లో హోంగార్డ్ వ్యవస్థ ఆవిర్భవించినదని, నూతన జిల్లాల ఏర్పాటు తర్వాత జిల్లాలో మొత్తం 522 హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని, హోంగార్డ్లు పోలీసు శాఖలో అంతర్భాగమని, వారు శాంతిభద్రతల పరిరక్షణలో, బందోబస్తు, నేర నియంత్రణ,టెక్నికల్ విభాగాలలో, ట్రాఫిక్ నియంత్రణలో కానిస్టేబుల్స్ తో పాటుగా కష్టపడుతూ విధులు నిర్వహిస్తున్నారని దాని వలన పోలీస్ శాఖ యొక్క పనితీరు చాలా వరకు పెరిగిందని కొనియాడారు. ఇటీవల జిల్లాలోని పామూరు పియస్ లో విధులు నిర్వహిస్తున్నహోంగార్డులు మరియు పోలీసులు గుప్త నిధులు కోసం గాలిస్తున్న గ్యాంగ్ ను కూడా పట్టుకోవటంలో కీలక పాత్ర పోషించారని ఎస్పీ గారు వారిని ప్రశంసించారు.

జిల్లాలోని హోంగార్డుల సంక్షేమ కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని వాటిలో భాగంగా కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు, డిజిటల్ గుర్తింపు కార్డు, సబ్సిడీ తో కూడిన వస్తుసరుకులు పొందుటకు పోలీస్ క్యాంటిన్ కార్డ్, నెలకు రెండు రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇస్తున్నామని, మహిళా హోంగార్డులకు మూడు నెలలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవలు మంజూరు చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ వైద్య సేవ క్రింద 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయము అందించటం జరుగుతుందని, హోంగార్డ్ ల కుమార్తె పెళ్ళికి మరియు మెడికల్ సహాయార్థం రూ.5000 ఇవ్వటం జరుగుతుందని, విధి నిర్వహణలో మరణించిన హోంగార్డ్స్ కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయంగా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా మరణించిన హోంగార్డుల కుటుంబాల సంక్షేమం కొరకు ప్రత్యేక చొరవ తీసుకొని 8 మందికి ( 6 మహిళలు, 2 పురుషులు) కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని, కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా పొందే లోన్ ను రూ. 50,000 నుండి లక్ష రూపాయాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హోం గార్డ్ లకు పోలీస్ రిక్రూట్ మెంటు సంబంధించి సివిల్ పోలీస్ లో 15% కోటా మరియు APSP లో 25% కోటా కల్పిస్తున్నామని, సర్వీస్ లో ఉండి చనిపోయిన హోంగార్డులకు రాష్ట్ర సహాయాన్ని నిధి నుండి 20వేల రూపాయలు మరియు మట్టి ఖర్చులను నిమిత్తం తక్షణమే పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. హొూంగార్డ్స్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం 'గ్రీవియన్స్ డే' ను నిర్వహిస్తామని ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే తగు చర్యలు తీసుకొని సత్వరం పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.

సమాజసేవలో పోలీసులతోపాటు హోంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో అహర్నిశలు పనిచేస్తున్నారని, ఇదే స్పూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తూ హోంగార్డ్ వ్యవస్థకు మరియు పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

హోంగార్డ్ నిర్వహించిన అద్భుత ప్రదర్శనను ఎస్పీ గారు అభినందించారు.పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన జి.హనుమంతరావును, కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన మూడువ ప్లటూన్ కమాండర్ *SK*.మహబూబ్ బాషా, ద్వితీయ స్థానంలో ఐదువ ప్లటూన్ కమాండర్ బి. సాంబ నాయక్, తృతీయ స్థానంలో వచ్చిన రెండవ ప్లటూన్ కమాండర్ డి.రమణయ్య లకు ఎస్పీ గారు మేమెంటోలు అందచేసినారు.

జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి మరణించిన హోంగార్డ్ లు యస్.సాలమ్మ *(WHG.32)* కుమారుడు యస్.నవీన్ కి హోంగార్డ్స్ యొక్క ఒకరోజు వేతనము చెక్కు రూ. *4,39,900/-* , వెల్ఫేర్ ఫండ్ రూ.*10,000/-*, ఫ్లాగ్ ఫండ్ రూ. *10,000/-* చెక్కులను, యన్.మహేష్ *(HG. 677)* గారి అమ్మ యన్.వెంకటమ్మ కు హోంగార్డ్స్ యొక్క ఒకరోజు వేతనము చెక్కు రూ.*4,92,740* ను అందచేసినారు.

అనంతరం ఎస్పీ గారు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు సాగే హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో *ASP* (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, *ASP* (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, *AR ASP* అశోక్ బాబు గారు, *DSB DSP* బి.మరియదాసు, డీటీసి డిఎస్పీ రామకృష్ణ, ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, *DCRB* సిఐ దేవ ప్రభాకర్, *ICCR* ఇన్స్పెక్టర్ కె.రాఘవేంద్ర, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, హరిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.










సందర్భముగా శుభాకాంక్షలు
తేది: 06-12-2022

